# APPSC GROUP - IV MODEL GRAND TEST

## GENERAL STUDIES MODEL GRAND TEST

**MAX. MARKS : 150** **TIME : 150 MINUTES**

**1.** జనగణన-2011 ప్రకారం దేశ జనాభాలో ఆంధ్రప్రదేశ్ జనాభా ఎంత శాతం?
1) 5% 2) 6% 3) 7% 4) 8%

**2.** అట్లాంటిక్ మహాసముద్రంలో టైటానిక్ ఓడ ఎప్పుడు మునిగిపోయింది?
1) 14 ఏప్రిల్ 1912 2) 15 ఆగస్టు 1912
3) 1 జనవరి 1912 4) 4 జనవరి 1912

**3.** ఒలింపిక్ క్రీడలను తొలిసారి ఎప్పుడు నిర్వహించారు?
1) క్రీ.శ. 776 2) క్రీ.పూ. 776
3) క్రీ.శ. 1876 4) క్రీ.శ. 1901

**4.** ఒక కాంతి సంవత్సరం =
1) $9.3 \times 10^{15}$ మీ. 2) $9.3 \times 10^{15}$ సెం.మీ.
3) $9.3 \times 10^{15}$ కి.మీ. 4) $9.3 \times 10^{15}$ మి.మీ.

**5.** ఐక్యరాజ్యసమితి 2011 డిసెంబరు 12న వాతావరణ మార్పుపై సదస్సును ఎక్కడ నిర్వహించింది?
1) ఇంగ్లండ్ 2) ఘనా 3) దక్షిణాఫ్రికా 4) బ్రెజిల్

**6.** ఆక్సిజన్ పరమాణువులో ఉండే ఒంటరి ఎలక్ట్రాన్ల సంఖ్య-
1) 1 2) 3 3) 2 4) 5

**7.** జీవించే హక్కు గురించి రాజ్యాంగంలోని ఎన్నో నిబంధనలో పేర్కొన్నారు?
1) 20 2) 21 3) 22 4) 24

**8.** కార్బోహైడ్రేట్లలో ఉండే శక్తిని విడుదల చేసే ప్రక్రియను ఏమంటారు?
1) కిరణజన్యసంయోగ క్రియ 2) శ్వాసక్రియ
3) ప్రత్యుత్పత్తి 4) విసర్జన క్రియ

**9.** 1970లో పెను తుపాను వల్ల ఏ దేశంలో 50,000 మంది మరణించారు?
1) బంగ్లాదేశ్ 2) ఇండోనేషియా
3) ఫిలిప్పైన్స్ 4) కొరియా

**10.** బస్సు అకస్మాత్తుగా ఆగినప్పుడు దాంట్లో ప్రయాణించే వ్యక్తి ముందుకు పడతాడు. ఈ చర్యను వివరించే సూత్రం ఏది?
1) న్యూటన్ మూడో నియమం
2) న్యూటన్ మొదటి నియమం
3) న్యూటన్ రెండో నియమం
4) న్యూటన్ గురుత్వాకర్షణ నియమం

**11.** ఫౌంటెన్ పెన్ ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?

1) కేశనాళీయత 2) తలతన్యత

3) ఊర్ధ్వ ఒత్తిడి 4) స్నిగ్ధత

**12.** పౌరులకు మొదటి పాఠశాలగా దేన్ని పరిగణిస్తారు?

1) కుటుంబం 2) సమాజం

3) కులం 4) మతం

**13.** 'దేశాల సంపద స్వభావం, కారణాల పరిశోధన' అనే గ్రంథ రచయిత ఎవరు?

1) మార్షల్ 2) రాబిన్స్

3) శామ్యూల్‌సన్ 4) ఆడమ్ స్మిత్

**14.** భూమి సరాసరి విశిష్ట సాంద్రత ఎంత?

1) 2.7 2) 2.95 3) 4.75 4) 5.52

**15.** మానవ పరిణామంలో మొదటి దశ ఏది?

1) హోమోసెపియన్లు 2) నియాన్‌డెర్తల్

3) ఆస్ట్రో పిథికస్ 4) రామా పిథికస్

**16.** M.K.S. పద్ధతిలో పనికి ప్రమాణం ఏది?

1) న్యూటన్ 2) డైన్ 3) జౌల్ 4) ఎర్గ్

**17.** అయానిక బంధానికి ఉదాహరణ -

1) $HCl$ 2) $H_2$ 3) $N_2$ 4) $O_2$

**18.** కిరణజన్య సంయోగక్రియకు తోడ్పడే బాహ్య కారకాలేవి?

1) కాంతి, హరితరేణువులు

2) హరితరేణువులు, నీరు

3) కార్బన్ డై ఆక్సైడ్, కాంతి

4) కార్బన్ డై ఆక్సైడ్, హరితరేణువులు

**19.** జనగణన-2011 ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభా ఎన్ని కోట్లు?

1) 7.62 2) 8.46 3) 8.92 4) 9.46

**20.** ఎన్నో లోక్‌సభ ఎక్కువ కాలం కొనసాగింది?

1) 4 2) 5 3) 6 4) 7

**21.** ఇటీవల ఇండియాను సందర్శించిన కమలా బిస్సెస్సార్ ఏ దేశ ప్రధాని?

1) టోంగా 2) సెర్బియా

3) వెస్టిండీస్ 4) ట్రినిడాడ్ అండ్ టొబాగో

**22.** ఏ తేదీన తీరప్రాంత భూకంపం సునామీగా మారి జపాన్ వాయువ్య సముద్రతీర ప్రాంతంలోని 19 వేల మంది మరణానికి కారణమైంది?

1) 11 మార్చి 2011 2) 10 మార్చి 2010

3) 12 మార్చి 2010 4) 9 ఫిబ్రవరి 2011

**23.** గృహ హింస నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 2005 2) 2006 3) 2007 4) 2008

**24.** అర్థశాస్త్ర నిర్వచనంలో 'శ్రేయస్సు' అనే భావనకు అత్యంత ప్రాధాన్యమిచ్చినవారు?

1) ఆడమ్ స్మిత్ 2) రాబిన్స్

3) మార్షల్ 4) జాకోబ్ వైనర్

**25.** పీఠభూమి అంచుల్లో ఏర్పడే పర్వతాలు ఏ రకానికి చెందినవి?

1) ముడత పర్వతాలు 2) ఖండ పర్వతాలు

3) అవశిష్ట పర్వతాలు 4) అగ్ని పర్వతాలు

**26.** మానవుడు నిప్పు వాడకాన్ని ఏ యుగంలో కనుక్కున్నాడు?

1) నవీన శిలాయుగం 2) లోహయుగం

3) ప్రాచీన శిలాయుగం 4) మధ్య శిలాయుగం

**27.** హంగర్ అండ్ మాల్ న్యూట్రిషన్ (హంగామా) దేశంలో ఎంత శాతం పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని నివేదిక ఇచ్చింది?

1) 42 2) 40 3) 49 4) 44

**28.** సహజ వాయువులో ప్రధానంగా ఉండే వాయువు ఏది?

1) మీథేన్ 2) బ్యూటేన్

3) ప్రోపేన్ 4) అన్నీ

**29.** $CO_2$ అణువు ఆకృతి ఏ రూపంలో ఉంటుంది?

1) V ఆకృతి 2) పిరమిడల్

3) రేఖీయం 4) చతుర్ముఖం

**30.** కణ శ్వాసక్రియ ఎక్కడ జరుగుతుంది?

1) కణద్రవ్యం 2) కేంద్రకం

3) హరితరేణువులు 4) మైటోకాండ్రియా

**31.** జంతువుల్లో జీర్ణమైన ఆహార పదార్థాల రవాణాకు తోడ్పడేది -

1) రక్తం 2) ఊపిరితిత్తులు

3) నాడీవ్యవస్థ 4) పోషక కణజాలం

**32.** ప్రపంచంలో ప్రజాస్వామ్య పరిపాలనను మొదట ఆమోదించినవారెవరు?

1) భారతీయులు 2) అమెరికన్లు

3) గ్రీకులు 4) రోమన్లు

**33.** 2011 జనగణన ఎన్నోది?

1) 11 2) 12 3) 14 4) 15

**34.** మానవ అభివృద్ధి సూచిక (HDI) ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1980 2) 1990 3) 2000 4) 2002

**35.** భారతదేశంలో అతి తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

1) గోవా 2) మిజోరాం 3) సిక్కిం 4) త్రిపుర

**36.** మాకియవెల్లి రచించిన గ్రంథం ఏది?

1) పాలిటిక్స్ 2) సోషల్ కాంటెస్ట్

3) ఎమిలీ 4) ది ప్రిన్స్

**37.** వస్తువులు లేదా సేవలకు ఉండే మానవుడి కోర్కెలను తీర్చగలిగే శక్తిని ఏమంటారు?

1) ఉత్పత్తి 2) వినిమయం

3) పంపిణీ 4) ప్రయోజనం

**38.** తూర్పు రైల్వే మండల ప్రధాన కేంద్రం ఏ నగరంలో ఉంది?

1) కోల్ కతా 2) విశాఖపట్నం

3) భువనేశ్వర్ 4) చెన్నై

**39.** ఉరుములు మెరుపులతో సంభవించే వర్షపాతం ఏ రకానికి చెందింది?

1) చక్రవాత 2) పర్వతీయ

3) నిమ్నోన్నత 4) సంవహన వర్షపాతం

**40.** అమెట్యూర్ రేడియో (Amateur Radio)కు మరో పేరు -

1) సునామీ రేడియో 2) విపత్తు రేడియో

3) ప్యాకెట్ రేడియో 4) హాం రేడియో

**41.** న్యూక్లియర్ రియాక్టర్‌లో న్యూట్రాన్ల వేగాన్ని తగ్గించే పదార్థాన్ని ఏమంటారు?

1) ఇంధన మూలకం 2) మితకారి

3) ధ్రువ

4) ఫాస్ట్ బ్రీడర్

**42.** 'సంఘం యుగం' అని ఏ కాలాన్ని అంటారు?

1) క్రీ.పూ. 300 - క్రీ.శ. 300

2) క్రీ.పూ. 500 - క్రీ.శ. 300

3) క్రీ.పూ. 300 - క్రీ.శ. 500

4) క్రీ.పూ. 500 - క్రీ.శ. 500

**43.** ఐక్యరాజ్యసమితి ప్రకటనా పత్రం రూపొందించిన నగరం ఏది?

1) న్యూయార్క్ 2) వాషింగ్టన్

3) శాన్‌ఫ్రాన్సిస్కో 4) టోక్యో

**44.** కిందివాటిలో 'ఆంప్లిఫైయర్'గా పనిచేసేది ఏది?

1) డయోడ్ 2) ట్రయోడ్

3) ట్రాన్సిస్టర్ 4) ఏదీకాదు

**45.** భారతదేశంలో గోధుమలు అధికంగా పండించే రాష్ట్రం ఏది?
1) పంజాబ్ 2) హర్యానా
3) మహారాష్ట్ర 4) ఉత్తరప్రదేశ్

**46.** హరప్పా సంస్కృతి ఏ యుగానికి చెందింది?
1) ఇనుప యుగం 2) శిలా యుగం
3) కాంస్య యుగం 4) ప్రాచీన శిలాయుగం

**47.** రిక్టర్ స్కేలుపై కొలిచే విపత్తు ఏది?
1) వర్షపు నీటి ప్రవాహం 2) భూకంపం
3) తుపానుల వేగం 4) అగ్నిపర్వత ఉద్భవం

**48.** ప్రపంచ బ్యాంకు అంచనా ప్రకారం 1996 - 2000 మధ్యకాలంలో ఇండియా స్థూల జాతీయ ఉత్పత్తిలో విపత్తుల వల్ల ఎంత శాతం నష్టపోయింది?
1) 3.12 2) 2.75 3) 3.15 4) 2.25

**49.** రూపాయి నోటును ఎవరు జారీచేస్తారు?
1) వాణిజ్య బ్యాంకులు 2) రాష్ట్ర ప్రభుత్వాలు
3) రిజర్వు బ్యాంకు 4) కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ

**50.** ఆర్‌బీఐని జాతీయం చేసిన సంవత్సరం -
1) 1939 2) 1949 3) 1959 4) 1969

**51.** ద్రవ్యోల్బణ నివారణకు తీసుకోవాల్సిన చర్య ఏది?
1) నల్లబజారును నియంత్రించడం
2) దీర్ఘకాలంలో ఉత్పత్తిని పెంచడం
3) ద్రవ్యసప్లయిని, పరపతిని తగ్గించడం
4) అన్నీ

**52.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన వంశధార జలవివాదం ఏ రాష్ట్రాలకు సంబంధించింది?
1) ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక
2) కర్ణాటక - తమిళనాడు
3) ఆంధ్రప్రదేశ్ - తమిళనాడు
4) ఆంధ్రప్రదేశ్ - ఒడిశా

**53.** విద్యుత్ అయస్కాంత తరంగాలకు ఉదాహరణ -
1) పరారుణ కిరణాలు 2) రేడియో తరంగాలు
3) X-కిరణాలు 4) అన్నీ

**54.** జన లోక్‌పాల్ బిల్లుకోసం ఉద్యమిస్తున్న అన్నా హజారే ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) కేరళ

**55.** ధ్వని వేగం దేంట్లో అధికంగా ఉంటుంది?

1) ఉక్కు 2) నీరు

3) హైడ్రోజన్ 4) శూన్యం

**56.** Weapons of Mass Destruction అనే మాట ఎప్పటి నుంచి విస్తృతంగా వాడుకలోకి వచ్చింది?

1) 2001 2) 2002

3) 2003 4) 2004

**57.** మెండలీఫ్ ఆవర్తనపట్టికను దేని ఆధారంగా నిర్మించారు?

1) పరమాణు భారం 2) పరమాణు సైజు

3) పరమాణు సంఖ్య 4) పరమాణు ఘనపరిమాణం

**58.** "Cyclone" అనే మాట గ్రీక్ మాట నుంచి ఉద్భవించింది. 'Cyclos' మాటకు అర్థం ఏమిటి?

1) తుపాను 2) పాము చుట్ట

3) ప్రకటన 4) కింది భాగం

**59.** అత్యధిక రుణ విద్యుదాత్మకత విలువ ఉన్న మూలకం ఏది?

1) అయోడిన్ 2) ఫ్లోరిన్

3) ఆక్సిజన్ 4) సోడియం

**60.** అష్టక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రజ్ఞుడు ఎవరు?

1) బోర్ 2) డాబర్ నీర్

3) న్యూలాండ్స్ 4) మెండలీఫ్

**61.** భారత రాజ్యాంగం అమల్లోకి రాకముందు అమల్లో ఉన్న చట్టమేది?

1) 1833 చట్టం 2) 1909 చట్టం

3) 1919 చట్టం 4) 1935 చట్టం

**62.** రాజ్యాంగం గుర్తించిన భాషలెన్ని?

1) 18 2) 19 3) 20 4) 22

**63.** ప్రపంచ భూభాగంలో భారత్ ఎంతశాతం విస్తరించి ఉంది?

1) 1.4% 2) 2.4%

3) 3.4% 4) 4.4%

**64.** పుష్ప వృంతం చివర ఉబ్బిన భాగాన్ని ఏమంటారు?

1) కీలం 2) కీలాగ్రం

3) అండం 4) పుష్పాసనం

**65.** పుష్పాల్లో పురుష ప్రత్యుత్పత్తి అవయవాలను ఏమంటారు?

1) అండాలు 2) కేసరాలు

3) రక్షక పత్రాలు 4) ఆకర్షణ పత్రాలు

**66.** జాతీయ విపత్తు నిర్వహణ సంస్థను ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) సూరత్ 2) కొచ్చిన్

3) కటక్ 4) న్యూఢిల్లీ

**67.** డిజాస్టర్ అనే పదం ఏ భాష నుంచి ఉద్భవించింది?

1) అరబిక్ 2) గ్రీక్ 3) లాటిన్ 4) ఫ్రెంచ్

**68.** గ్రామసభ ఏడాదిలో కనీసం ఎన్నిసార్లు సమావేశం కావాలి?

1) 2 2) 3

3) 4 4) ఎన్నిసార్లయినా సరే

**69.** వెంకటాపురం గ్రామ జనాభా 4,387. ఆ గ్రామ పంచాయితీలో సభ్యుల సంఖ్య ఎంత?

1) 9 2) 11 3) 13 4) 15

**70.** 'జాతీయ మానవ హక్కుల కమిషన్'ను ఎప్పుడు స్థాపించారు?

1) 1992 2) 1993

3) 1994 4) 1998

**71.** సుపరిపాలన ప్రధాన లక్షణం -

1) సమన్యాయాన్ని అందించడం

2) హేతుబద్ధత

3) శాసనపరమైన చర్యలు చేపట్టడం

4) అన్నీ

**72.** ధర, డిమాండ్ మధ్య ఏవిధమైన సంబంధం ఉంటుంది?

1) అనులోమానుపాత సంబంధం

2) విలోమ సంబంధం

3) పూరక సంబంధం 4) ఏదీకాదు

**73.** ఇటీవల అమెరికాలో భారత రాయబారిగా నియమితులైన వారెవరు?

1) వి.కె. సింగ్ 2) శశిథరూర్

3) నిరుపమా రావ్ 4) ఎం.కె. నారాయణన్

**74.** 'ధర దృఢత్వం' పద్ధతి ఏ మార్కెట్‌లో ఉంటుంది?

1) ఏకస్వామ్యం 2) ద్విదాధిపత్యం

3) పరిపూర్ణ పోటీ మార్కెట్ 4) పరిమిత స్వామ్యం

**75.** దరఖాస్తుదారుడికి గరిష్ఠంగా ఎన్ని రోజుల్లోపు సమాచారాన్ని అందించాలి?

1) 20 2) 25 3) 30 4) 35

**76.** 'ఇ-గవర్నెన్స్' ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) పారదర్శకతను పెంపొందించడానికి సరళ నియమాలను రూపొందించడం

2) పారదర్శకతను పెంపొందించడానికి కఠిన నియమాలను రూపొందించడం

3) సాంకేతిక నైపుణ్యాన్ని అందించి, సమర్థమైన పాలనను అందించడం

4) పైవన్నీ

**77.** సముద్ర జలాల్లో అధికంగా ఉండే లవణం ఏది?

1) మెగ్నీషియం క్లోరైడ్ 2) కాల్షియం కార్బొనేట్

3) మెగ్నీషియం బ్రోమైడ్ 4) సోడియం క్లోరైడ్

**78.** 'హిమాలయ పాదగిరులు' అని వేటిని పిలుస్తారు?

1) హిమాద్రి 2) హిమాచల్

3) శివాలిక్ కొండలు 4) పూర్వాంచల్

**79.** భారతదేశంలో తుపాన్లు, పెను తుపాన్లు, సునామీలకు గురయ్యే తీరప్రాంత పొడవెంత?

1) 5400 కి.మీ. 2) 5600 కి.మీ.

3) 5700 కి.మీ. 4) 5800 కి.మీ.

**80.** 2011 జనగణన ప్రకారం ముంబయి తర్వాత అధిక జనాభా ఉన్న నగరం ఏది?

1) కోల్‌కతా 2) చెన్నై 3) బెంగళూరు 4) ఢిల్లీ

**81.** 1957లో నేషనల్ సివిల్ డిఫెన్స్ కాలేజీని ఎక్కడ స్థాపించారు?

1) కాలికట్ 2) ధార్వార్

3) నాగపూర్ 4) పూనా

**82.** రాజీవ్ స్వగృహ పథకం ఎవరిని ఉద్దేశించి ప్రవేశపెట్టారు?

1) అట్టడుగు వర్గాలవారు

2) అధిక ఆదాయ వర్గాలవారు

3) పేదలకు 4) మధ్యతరగతి ఆదాయ వర్గాలవారు

**83.** సూర్యుడు ఉదయించే భూమిగా పేరు పొందిన దేశమేది?

1) కొరియా 2) చైనా 3) వియత్నాం 4) జపాన్

**84.** హిజ్రా యుగాన్ని స్థాపించిన సంవత్సరం ఏది?

1) క్రీ.శ. 633 2) క్రీ.శ. 622

3) క్రీ.శ. 666 4) క్రీ.శ. 630

**85.** వయోలిన్, వీణ లాంటి సంగీత వాయిద్యాల్లో ఏ రకమైన కంపనాలు ఏర్పడతాయి?

1) సహజ కంపనాలు 2) బలాత్కృత కంపనాలు

3) 1, 2 4) ఏదీకాదు

**86.** కాంతి కణసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?

1) న్యూటన్ 2) హైగెన్స్

3) మాక్స్‌వెల్ 4) ఐన్‌స్టీన్

**87.** ద్రావణీయత దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) ద్రావిత స్వభావం 2) ద్రావణ స్వభావం

3) ఉష్ణోగ్రత 4) అన్నీ

**88.** ఉత్పత్తి కణాల నుంచి వచ్చిన పిల్ల కణాల్లో క్రోమోజోములు ఏ స్థితిలో ఉంటాయి?

1) ఏకస్థితిక 2) ద్వయస్థితిక

3) త్రయస్థితిక 4) బహుస్థితిక

**89.** 1980-2010 మధ్య కాలంలో ఇండియాలో ప్రకృతిపరమైన విపత్తుల వల్ల ఎంతమంది మరణించారు?

1) 1,43,039 2) 1,23,039

3) 1,13,039 4) 1,03,039

**90.** జాతీయ విపత్తు నిర్వహణ విధానాన్ని కేంద్ర మంత్రిమండలి ఏ సంవత్సరంలో ఆమోదించింది?

1) 2009 2) 2008 3) 2007 4) 2010

**91.** భారతదేశంలో మొదటి నగర కార్పొరేషన్ ఏది?

1) బొంబాయి 2) కలకత్తా

3) మద్రాస్ 4) హైదరాబాద్

**92.** కిందివాటిలో లోక్‌సభాధికారం కానిది?

1) రాజ్యసభ ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవడం

2) డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోవడం

3) మంత్రిమండలిని నియంత్రించడం

4) వార్షిక బడ్జెట్‌ను ఆమోదించడం

**93.** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఏ రకానికి చెందింది?

1) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

2) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ

3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

4) అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థ

**94.** ఏ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ ప్రమేయం ఎక్కువగా ఉంటుంది?

1) పెట్టుబడిదారీ 2) సామ్యవాద

3) మిశ్రమ 4) పైవన్నీ

**95.** కృష్ణా నదిపై పులిచింతల ప్రాజెక్టును ఏ జిల్లాలో నిర్మిస్తున్నారు?

1) నల్గొండ 2) మహబూబ్‌నగర్

3) గుంటూరు 4) కృష్ణా

**96.** పశ్చిమ విక్షోభాల వల్ల లబ్ధి పొందుతున్న పంటలు ఏవి?

1) గోధుమ, బార్లీ 2) గోధుమ, మొక్కజొన్న

3) వరి, గోధుమ 4) వరి, బార్లీ

**97.** యోగదర్శనాన్ని రూపొందించింది?

1) పతంజలి 2) బాదరాయణుడు

3) జైమని 4) కపిల ముని

**98.** ఆర్యుల ప్రధాన వృత్తి ఏది?

1) వ్యాపారం 2) పశుపోషణ

3) మత్స్యగ్రహణం 4) వేట

**99.** ఇండియాలో విపత్తు నిర్వహణ చట్టం ఏ సంవత్సరంలో రూపొందించారు?

1) 2006 2) 2005 3) 2007 4) 2008

**100.** పోస్కో కర్మాగారానికి వ్యతిరేకంగా ఏ రాష్ట్రంలో గిరిజనులు ఉద్యమాలు చేస్తున్నారు?

1) జార్ఖండ్ 2) మధ్యప్రదేశ్

3) ఒడిశా 4) ఛత్తీస్‌గఢ్

**101.** విద్యుదయస్కాంతాలను దేనిలో ఉపయోగిస్తారు?

1) టేప్‌రికార్డర్లు 2) డైనమోలు

3) ట్రాన్స్‌ఫార్మర్లు 4) పైవన్నీ

**102.** కరెంటును ఏ పరికరంతో కొలుస్తారు?

1) వోల్టు మీటరు 2) అమ్మీటరు

3) మీటరు స్కేలు 4) ఫారెడ్

**103.** రేడియో ధార్మికతను ఆవిష్కరించిన శాస్త్రవేత్త ఎవరు?

1) మేడం క్యూరీ 2) ఐన్‌స్టీన్

3) నీల్స్‌బోర్ 4) బెక్వెరెల్

**104.** హీరాకుడ్ బహుళార్థ సాధక ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

1) బీహార్ 2) పంజాబ్

3) ఉత్తరప్రదేశ్ 4) ఒడిశా

**105.** భారతదేశ ద్వీపకల్పంలో ఎత్తయిన పర్వతశిఖరం ఏది?

1) మహేంద్రగిరి 2) గురుశిఖర

3) దొడబెట్ట 4) అనైముడి

**106.** అల్పైన్ అడవులు ఎక్కువగా విస్తరించి ఉన్న ప్రాంతం ఏది?

1) హిమాలయ ప్రాంతం 2) దక్కన్ పీఠభూమి

3) తూర్పుతీర ప్రాంతం 4) ఎడారి ప్రాంతం

**107.** భారతదేశ జనాభా విషయంలో దేన్ని మహావిభాజక సంవత్సరంగా పేర్కొంటారు?

1) 1951 2) 2001 3) 1901 4) 1921

**108.** శక్తినిత్యత్వ నియమాన్ని తెలిపిన శాస్త్రవేత్త ఎవరు?

1) నీల్స్‌బోర్ 2) రూథర్‌ఫర్డ్

3) న్యూటన్ 4) ఐన్‌స్టీన్

**109.** స్వచ్ఛమైన నీటి pH విలువ?

1) 0 2) 5.5 3) 2 4) 7

**110.** కర్బన సంయోగపదార్థంలో కార్బన్ సంయోజకత ఎంత?

1) 2 2) 3 3) 4 4) 5

**111.** ఆల్కీన్‌లు అల్కేన్‌ల కంటే ఎక్కువ చర్యాశీలతను కలిగి ఉండటానికి కారణమేది?

1) ద్విబంధాన్ని కలిగి ఉంటాయి

2) త్రిబంధాన్ని కలిగి ఉంటాయి

3) ఏకబంధాన్ని కలిగి ఉంటాయి

4) కార్బన్ పరమాణువు వేలన్సీ తృప్తి

**112.** భారతదేశంలో ఏటా సంభవించే వరదల వల్ల సుమారు ఎంతమంది ప్రభావితమౌతున్నారు?

1) 180 మిలియన్లు 2) 150 మిలియన్లు

3) 200 మిలియన్లు 4) 225 మిలియన్లు

**113.** 2011 జనగణన ప్రకారం ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా ఎంతశాతం?

1) 16.7% 2) 17.5% 3) 21.6% 4) 18.4%

**114.** గవర్నర్ విధాన సభకు నామినేట్ చేయగలిగే వ్యక్తుల సంఖ్య -

1) 1 2) 2 3) 3 4) 4

**115.** హైకోర్టు న్యాయమూర్తుల పదవీకాలం -

1) 58 ఏళ్లు నిండే వరకు 2) 60 ఏళ్లు నిండే వరకు

3) 62 ఏళ్లు నిండే వరకు 4) 65 ఏళ్లు నిండే వరకు

**116.** ప్రస్తుతం భారతదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేస్తున్న సంస్థ ఏది?

1) SBI 2) CSO 3) NIRD 4) RBI

**117.** వస్తువుల ఎగుమతి, దిగుమతులపై విధించే సుంకం ఏది?

1) ఎక్సైజ్ 2) కస్టమ్స్

3) సర్‌ఛార్జి 4) సర్వీస్ టాక్స్

**118.** విశాఖ ఇనుము-ఉక్కు కర్మాగారాన్ని ఏ దేశ సాయంతో నిర్మించారు?

1) బ్రిటన్ 2) జర్మనీ

3) రష్యా 4) అమెరికా

**119.** ఆంధ్రప్రదేశ్‌లో అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే జిల్లా ఏది?

1) చిత్తూరు 2) కడప

3) అనంతపురం 4) కర్నూలు

**120.** జైనమత స్థాపకుడు ఎవరు?

1) రుషభనాథుడు 2) పార్శ్వనాథుడు

3) మహావీరుడు 4) గౌతమబుద్ధుడు

**121.** నాలుగో బౌద్ధ సంగీతి ఎవరికాలంలో జరిగింది?

1) కనిష్కుడు 2) అశోకుడు

3) అజాత శత్రువు 4) కాలాశోకుడు

**122.** భారతదేశంలో రెండంతస్తుల రైలును ఏ నగరాల మధ్య ప్రారంభించారు?

1) కుర్లా - దాదర్ 2) హౌరా - కోల్‌కతా

3) నిజాముద్దీన్ - అహ్మదాబాద్ 4) ఏదీకాదు

**123.** పొడి మంచు అని దేన్ని పిలుస్తారు?

1) ఘన $H_2O$ 2) ఘన $N_2$

3) ఘన $CO_2$ 4) ఘన $NO_2$

**124.** సిమెంటు వేటి మిశ్రమం?

1) సోడియం, సిలికేట్, ఫెల్‌స్పార్

2) కాల్షియం సిలికేట్, కాల్షియం అల్యూమినేట్

3) ఇసుక, బంకమన్ను, ఫెల్‌స్పార్

4) కాల్షియం కార్బొనేట్, ఇసుక

**125.** వంటగ్యాస్‌లో ఉండే వాయువు ఏది?

1) బ్యూటేన్ 2) ఈథేన్ 3) మీథేన్ 4) ఆక్టేన్

**126.** మూడు గదుల గుండె ఉండే జీవికి ఉదాహరణ -

1) తొండ 2) కప్ప 3) కాకి 4) కుక్క

**127.** మెదడులోని వినాళ గ్రంథి ఏది?

1) అడ్రినల్ 2) థైరాయిడ్

3) పార్శ్వ అవటు 4) పీయూష

**128.** మానవుడి హృదయంలోని గదుల సంఖ్య -

1) 4 2) 4 జతలు 3) 13 4) 8 జతలు

**129.** మొక్క కొన మొగ్గను తుంచితే అభివృద్ధి చెందే భాగమేది?

1) మొక్క మామూలుగానే పెరుగుతుంది

2) పార్శ్వ కొమ్మలు పెరుగుతాయి

3) మొక్క పొడవులో వృద్ధి చెందుతుంది

4) వేర్లు అభివృద్ధి చెందవు

**130.** ఆక్సిన్‌కు సంబంధించి కిందివాటిలో సరైంది -

1) పెరుగుదలను వృద్ధి చేస్తుంది

2) విత్తన అంకురతను ప్రేరేపిస్తుంది

3) పండ్లు త్వరగా పక్వానికి రావడానికి తోడ్పడుతుంది

www.

4) ఆకులు రాలిపోయేలా చేస్తుంది

**131.** మొక్కల పెరుగుదలను నిరోధించే పదార్థమేది?

1) జిబ్బరెల్లిన్ 2) ఇథిలీన్

3) సైటోకైనిన్ 4) అబ్‌సైసిక్ ఆమ్లం

**132.** ఏ హార్మోన్ లోపం వల్ల 'డయాబెటిస్ మిల్లిటస్' వ్యాధి వస్తుంది?

1) టెస్టోస్టిరాన్ 2) ఈస్ట్రోజెన్

3) గ్లూకాగాన్ 4) ఇన్సులిన్

**133.** శరీరంలో రసాయన సమన్వయం జరిపే పదార్థమేది?

1) రక్తం 2) లింఫ్ 3) ఎంజైములు 4) హార్మోన్లు

**134.** ఏ హార్మోన్ ఉత్పత్తికి అయోడిన్ అవసరం?

1) పారాథార్మోన్ 2) వాసో ప్రెస్సిన్

3) గ్లూకాగాన్ 4) థైరాక్సిన్

**135.** పోలియో లాంటి వ్యాధుల్లో వైరస్ వల్ల నశించే కణాలేవి?

1) మోనోసైట్లు 2) ఎరిత్రోసైట్లు

3) చాలకనాడీ కణాలు 4) జ్ఞాననాడీ కణాలు

**136.** మానవుడిలో ఎన్ని జతల వెన్నునాడులుంటాయి?

1) 30 2) 31 3) 32 4) 33

**137.** సిద్ధ బీజాలను ఏర్పాటు చేయడంలో సిద్ధ బీజాశయ కేంద్రకంలో జరిగే విభజన పద్ధతి ఏది?

1) సమ విభజన 2) క్షయకరణ విభజన

3) 1, 2 4) ద్విధా విచ్ఛిత్తి

**138.** ఒకే జీవిలో పురుష, స్త్రీ ప్రత్యుత్పత్తి అవయవాలు ఉంటే, ఆ స్థితిని ఏమంటారు?

1) లైంగిక ద్విరూపకత 2) ఉభయ లైంగికత

3) ద్వితీయ లైంగిక లక్షణాలు 4) ఏక లైంగికత

**139.** కప్పల్లో సంతానోత్పత్తి కాలం -

1) ఫిబ్రవరి నుంచి మే

2) జూన్ నుంచి సెప్టెంబరు

3) ఆగస్టు నుంచి నవంబరు

4) డిసెంబరు నుంచి మార్చి

**140.** ఎయిడ్స్‌ను కలిగించే సూక్ష్మజీవి ఏది?

1) వైరస్ 2) బ్యాక్టీరియా

3) శిలీంద్రాలు 4) ప్రోటోజోవా

**141.** కిందివాటిలో సూక్ష్మ పోషకాలను గుర్తించండి.

1) ఐరన్, కొవ్వులు 2) ప్రోటీన్లు, విటమిన్లు

3) కొవ్వులు, కాపర్ 4) ఐరన్, ఫ్లోరిన్

**142.** ఐరన్ లోపిస్తే వచ్చే వ్యాధి ఏది?

1) డయాబెటిస్ 2) రికెట్స్

3) ఎనీమియా 4) స్కర్వీ

**143.** మైక్రోగ్రాము అంటే -

1) గ్రాములో పదో వంతు

2) గ్రాములో వందో వంతు

3) గ్రాములో వెయ్యో వంతు

4) కిలోగ్రాములో వెయ్యో వంతు

**144.** పిండిపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం?

1) మాంసం 2) బంగాళదుంపలు

3) చిక్కుడు గింజలు 4) పప్పు ధాన్యాలు

**145.** హిమోగ్లోబిన్‌లో ఉండే ముఖ్యమైన మూలకమేది?

1) కాల్షియం 2) ఐరన్

3) అయోడిన్ 4) ఫ్లోరిన్

**146.** శిశువు కాళ్లు, చేతులు పుల్లల్లా ఉండి, పక్కటెముకలు ప్రస్ఫుటంగా కనిపిస్తే, ఆ వ్యాధిని ఏమంటారు?

1) క్వాషియోర్కర్ 2) పెల్లగ్రా

3) మధుమేహం 4) మెరాస్మస్

**147.** కేంద్ర ప్రభుత్వం మల్టీబ్రాండ్ రిటైల్ రంగంలో ఎంత శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతినిచ్చింది?

1) 51 2) 49 3) 52 4) 55

**148.** ఆంధ్రప్రదేశ్‌లో జనాభా వృద్ధిరేటు అధికంగా ఉన్న జిల్లా ఏది?

1) తూర్పు గోదావరి 2) కృష్ణా

3) గుంటూరు 4) రంగారెడ్డి

**149.** 2011 జనగణన ప్రకారం దేశంలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంత మంది స్త్రీలు ఉన్నారు?

1) 972 2) 960 3) 936 4) 940

**150.** ప్రస్తుతం ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు ఎవరు?

1) జాక్వెస్ రొగ్గే 2) శరద్ పవార్

3) అలెన్ ఇషాక్ 4) ఫెర్నాండో టోరస్

# సమాధానాలు

1–3; 2–1; 3–2; 4–1; 5–3; 6–3; 7–2; 8–2; 9–1; 10–2; 11–1; 12–1; 13–4; 14–4; 15–3; 16–3; 17–1; 18–3; 19–2; 20–2; 21–4; 22–1; 23–1; 24–3; 25–2; 26–4; 27–1; 28–1; 29–3; 30–4; 31–1; 32–3; 33–4; 34–2; 35–3; 36–4; 37–4; 38–1; 39–4; 40–4; 41–2; 42–1; 43–3; 44–3; 45–4; 46–3; 47–2; 48–4; 49–4; 50–2; 51–4; 52–4; 53–4; 54–2; 55–1; 56–3; 57–1; 58–2; 59–2; 60–3; 61–4; 62–4; 63–2; 64–4; 65–2; 66–4; 67–4; 68–1; 69–3; 70–2; 71–4; 72–2; 73–3; 74–4; 75–3; 76–4; 77–4; 78–3; 79–3; 80–4; 81–3; 82–4; 83–4; 84–2; 85–2; 86–1; 87–4; 88–1; 89–1; 90–1; 91–3; 92–1; 93–3; 94–2; 95–3; 96–2; 97–1; 98–2; 99–2; 100–3; 101–4; 102–2; 103–4; 104–4; 105–4; 106–1; 107–4; 108–4; 109–4; 110–3; 111–1; 112–3; 113–2; 114–1; 115–3; 116–2; 117–2; 118–3; 119–4; 120–1; 121–1; 122–2; 123–3; 124–2; 125–1; 126–2; 127–4; 128–1; 129–2; 130–1; 131–4; 132–4; 133–4; 134–4; 135–3; 136–2; 137–1; 138–2; 139–2; 140–1; 141–4; 142–3; 143–3; 144–2; 145–2; 146–4; 147–1; 148–4; 149–4; 150–1.